జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శనివారం 22 నవంబర్ 2025 | www.prajajyothinews.com

# హైడ్రా అరాచకాలను తరిమికొట్టాలి




**- : హిందూ దేవాలయాల జోలికొస్తే సహించేది లేదు**

**- బిజెపి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జీ రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ సున్నం చెరువులోనీ హనుమాన్ ఆలయాన్ని తొలగించేందుకు హైడ్రా అధికారుల

2లో

## జర్నలిస్టుల సమస్యలను
# పరిష్కరించాలని కలెక్టర్ వినతి పత్రం



**సికింద్రాబాద్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** తెలంగాణ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్‌యూజే -టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం హెచ్‌యూజే కార్యదర్శి బి. జగదీశ్వర్ నేతృత్వంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలనిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు సక్రమంగా ఇవ్వాలని బి. బసవ పున్నయ్య, పి. రాంచందర్, ఇ. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. స్టిక్కర్ విధానాన్ని రద్దు చేయాలని, అక్రిడిటేషన్ గడువు మూడు నెలలకు ఒకసారి పెంచడం సరైంది కాదని తెలిపారు. రాష్ట్ర, జిల్లా అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల హెల్త్

2లో

## ప్రమాదాలు నివారించేందుకు
# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

**- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**




**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం దారూర్ మండలంలో చేవెళ్ల సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో క్షతగాత్రులైన కేరెల్లి గ్రామానికి చెందిన బేగరి జయసుధ, కొండాపూర్ కుర్దుకు చెందిన యశ్వంత్ రెడ్డి, దారూర్ కు చెందిన బేగరీ నాగలక్ష్మి, చెంగోల్ నందిని లకు సభాపతి స్వయాన వారి ఇళ్ల వద్దకు వెళ్లి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేసి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ... పండుగలకు, మన ఇళ్ళలో జరిగే శుభ కార్యక్రమాలకు ఇంటి ఆడబిడ్డకు చీర పెట్టడం మన



ఆచారమున్నారు. రాష్ట్ర మహిళలందరికి అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇందిరమ్మ చీరలను పెడుతున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని, ఇంటి ఆడబిడ్డకు ఇచ్చే చీరలలో కూడా కక్కుర్తితో అవకతవకలకు పాల్పడి పనికిరాని చీరలను ఇచ్చారని కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అలా కాకుండా కట్టుకునేవి, మంచి నాణ్యమైన చీరలనే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు

2లో

## రాష్ట్రపతి నిలయంలో
# కళామహోత్సవంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

**-తెలంగాణ చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు - కేంద్ర మంత్రి ప్రసంశ.**





**బోయిన్ పల్లి, నవంబర్ 21.(ప్రజా జ్యోతి):** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం జరిగిన భారతీయ కళా మహోత్సవంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొని దేశ సంస్కృతుల వైవిధ్యాన్ని, సంప్రదాయాల మహిమాన్వితతను ప్రతిపాదించారు. విభిన్న వేషధారణలు, భాషలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ భారతీయులంతా కలిసిమెలిసి జీవించడం ప్రపంచానికి ఆదర్శమని అన్నారు .ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఏక్ భారత్ - శ్రేష్ఠ్ భారత్' భావనతో గత 11 ఏళ్లుగా దేశవ్యాప్తంగా అనేక విలక్షణ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. కాశీ-తెలుగు సంగం, కాశీ-తమిళ్ సంగం వంటి కార్యక్రమాలు దేశంలోని వేర్వేరు రాష్ట్రాలను భావోద్వేగపరంగా కలిపాయని తెలిపారు. ఈ ఏడాది కళా మహోత్సవం పశ్చిమ రాష్ట్రాల సంస్కృతులు, కళలను ప్రతిబింబించేలా ప్రత్యేకంగా నిర్వహించడం ఆనందంగా ఉందని చెప్పారు. జంట నగరాల ప్రజలు తప్పకుండా పాల్గొని ఈ సాంస్కృతిక వేదికను ఆనందించాలని కోరారు. దేశంలో వోకల్ ఫర్ లోకల్,

2లో

# జాగృతి జనం బాట

**-ప్రజల సమస్యలపై మా పోరాటం**

**-జాగృతి జన సమరమే**

**-బీసీలకు సమన్యాయం జరగాలి**

**-హైడ్రా పెద్దలకు రక్ష నిరుపేదలకు పై కక్ష**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎల్బీనగర్ నియోజవర్గంలో చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించినారు చింతలకుంట లోని సురభి కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా

2లో



# ప్రమాదాలు నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

మొదటిపేజీ తరువాయి

అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అందుకే అనేక పథకాలు మహిళలకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటివి మహిళలకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేస్తున్నారని సభాపతి పేర్కొన్నారు. మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్ధికంగా ఎదగడంతో పాటుగా పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా మాఫీ అమలు అవుతుందని ఆయన అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో



మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 2987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని, అందరూ కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నారని ఆయన తెలిపారు. పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వ అక్షరాల ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద వేయడం వలన నెలకు 6 వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నర్సింలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# జాగృతి జనం బాట

మొదటిపేజీ తరువాయి

మాట్లాడు తూ భూకబ్జాలు ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులో జరిగిన భూసేకరణ అక్రమాలపై ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ జాగృతి సంస్థ ఎప్పుడూ పనిచేసిందని ఆమె గుర్తు చేశారు. నాడు తెలంగాణ ఉద్యమం సమయంలో మన సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు బోనాలు ఎత్తు కొని ఉద్యమ సమయంలో పోరాటం చేశామని అన్నారు రాష్ట్రం సిద్ధించిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేపట్టామని వారు ఈ సందర్భంగా అన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లు సాధనలో జాగృతి కృషి చేసిందని తెలియజేశారు సామాజిక తెలం గాణ సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు మహిళలు యువకులు ఎలాంటి స్థితిలో ఉన్న యువతకు రాజకీయపరంగా అవకాశాలు ఆర్థిక సామాజిక అవకాశాలు దక్కాలని కవిత అన్నారు ఈమధ్య హైడ్రా అనేది వచ్చి పెద్దలను రక్షించి పేదలను ఇబ్బంది పెడుతున్నారని వారు విమర్శించారు అతి త్వరలో కబ్జా వివరాలు మొత్తం హైడ్రాకు అందిస్తామని అన్నారు వారు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూస్తామని అన్నారు ట్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ను ముఖ్యమంత్రి మంత్రులు, టిఆర్ఎస్ నేతలు కోసం మార్చడం తగదని అన్నారు ఇది పేద రైతులకు అన్యాయం చేయడమే అవుతుందని ఈ సందర్భంగా అన్నారు బాధితుల అందరితో కలిసి కేంద్రమంత్రి ఘట్కరికి ఒక లేఖ రాసి పంపుతామని అన్నారు ఏదైనా శాస్త్రీయంగా ప్రాజెక్టును చేపట్టాలని మళ్ళీ రీ సర్వే చేయాలని కవిత డిమాండ్ చేశారు రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం ముందున్న స్థానిక ప్రజలకు ఉద్యోగాలు ఫలాలు అందడం లేదని కవిత అన్నారు ఫ్యూచర్ సిటీ లాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు వచ్చిన స్థానికులకు ఉద్యోగ అవకాశాలు రావడంలేదని కంపెనీలు వచ్చినప్పుడు స్థానికులకు ఎంత శాతం ఉద్యోగాలు కల్పిస్తారో అడగాలని సూచించారు నాయి బ్రాహ్మణులకు రజకులకు కరెంట్ ఇవ్వకపోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేక ప్రభుత్వమని తేటతెల్లమైందని అన్నారు బతుకమ్మ చీరలకు ఇందిరమ్మ చీరలు పేరు పెట్టి కాంగ్రెస్ అధిష్టానాన్ని మెప్పు పొందేలా చూస్తున్నారని అన్నారు ఇదితెలంగాణ మహిళలని అవమానించడమే అవుతుందని అన్నారు మహిళా సమస్యలపై ప్రత్యేక మైన కార్యచరణ తీసుకుంటామని అన్నారు ఇది మా పోరాటం ఆరంభం మాత్రమే ఇది నిరంతరం ప్రజల కోసం పోరాడే జాగృతి జనం బాట గా ఉంటుందని అన్నారు.

# హైడ్రా అరాచకాలను తరిమికొట్టాలి

మొదటిపేజీ తరువాయి

ప్రయత్నాలు నిరసన వ్యక్తం చేస్తూ స్వామి వారిని దర్శించుకునిభక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టిన బీజేపీ శేరిలింగం పల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.గత 20 సంవత్సరాలుగా మాధాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువు వద్ద ఉన్న పురాతన హనుమాన్ దేవాలయాన్ని హైడ్రా అధికారులు తొలిగించాలని చూడగ బీజేపి ఆధ్వర్యంలో వి.హెచ్.పి, భజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకుని అడ్డుకోవడం జరిగింది,ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు మరియు తదనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సంాలుగా ఈ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నారు,హైడ్రా అధికారులు తొలిగించాలని చూడటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు,పెద్దలకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయం చేస్తూన్న హైడ్రా అధికారులు తీరు సరైనది కాదని,నిన్న మొన్నటి వరకు సామాన్య ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి, ఇప్పుడు హిందూ దేవాలయాల జోలికి వస్తున్నారనీ మండి పడ్డారు, పైన దేవుడు, ఇక్కడి ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని,మిమ్మల్ని మీ కాంగ్రెస్ ప్రభుతా ్వన్ని తొలగించే రోజు దగ్గర లోనే ఉందని హెచ్చరించారు,కొన్ని నెలల క్రితం నానక్ రామ్ గూడ లోని కాళి మాత అమ్మవారి ఆలయాన్ని ఇలాగే తొలగించాలని నోటీసులు ఇస్తే అడ్డుకున్నాం,ఇప్పుడు సున్నం చెరువు హనుమాన్ టెంపుల్ జోలికి వచ్చారని,రోడ్ మధ్యలో ఉన్న దర్గాలు,ముస్లిం స్మశాన వాటికలను,పక్కనే ఉన్న దర్గా జోలికి వెళ్ళే దమ్ము లేని మీకు హిందువులు ఎంతో పవిత్రంగా పూజలు చేసే దేవుళ్ళు అంటే చులకనా అని అన్నారు,హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదనీ ప్రతి దగ్గర అడ్డుకుని తీరుతామని, విగ్రహాలు,దేవాలయాలు తొలగించేందుకు హైడ్రా అధికారులు చూపుతున్న అత్యుత్సాహం, కబ్జాలు, ఆక్రమణల మీద దృష్టి పెడితే అందరూ హర్షిస్తారన్నారు,ఇంకోక్కసారి ఇలా జరిగితే హిందువుల ందరూ ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,మహేందర్ యాదవ్, శివ కుమార్ యాదవ్,లింగస్వామి,నరేష్,రాము యాదవ్,సుమన్,శీను నాయక్, స్రవంతి, బజరంగ్ దల్,విశ్వహిందూ పరిషత్ వారు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ వినతి పత్రం

మొదటిపేజీ తరువాయి

కార్డులను కార్పొరేట్ ఆసుపత్రులు అంగీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల మాదిరి జర్నలిస్టులకు కూడా కొత్త ఆరోగ్య విధానం అమలు చేయాలని సూచించారు. జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో హైపవర్ కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సమస్యలు నివేదిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే నాయకులు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి నిలయంలో కళామహోత్సవంలో పాల్గొన్న కిషన్ రెడ్డి.

మొదటిపేజీ తరువాయి

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమాలు స్థానిక కళలకు ప్రోత్సాహం అందిస్తున్నాయని వెల్లడించారు. తెలంగాణ చేనేత, కళంకారీ కళలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతోందని, నేతన్నల శ్రమ ప్రపంచానికి చేసేందుకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. పోచంపల్లి, గద్వాల్, నారాయణపేట, సిద్దిపేట చీరలు, వరంగల్ తివాచీ వంటి ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ రావడం రాష్ట్ర గౌరవాన్ని పెంచిందని అన్నారు.

# కాలనీలలో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు

## కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్ భవనముకు సొంత నిధులతో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి నూతన రంగులు వేయించడం జరిగింది. అనంతరం కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో కొన్ని రోడ్ల కొరకు నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది మరియు అలాగే కొంత మేర రోడ్డు నిర్మాణం చేయాలని, గౌతమ్ బుద్ధ పార్కులో సెంట్రల్ లైటింగ్ పెట్టించాలని, ఓపెన్ జిమ్, పిల్లల ఆటపరికరాలు మరియు పార్క్ అభివృద్ధి చేయాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించాలని కాలనీవాసులు కార్పొరేటర్ గారిని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే కాలనీలో ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డి ఈ దామోదర్ రావు,జలమండలి డీజీఎం రాజగోపాల్ , మేనేజర్ భవ్య, విద్యుత్ శాఖ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సాంబయ్య, శానిటేషన్ విభాగం ఎస్ ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ యాదయ్య సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు బసవయ్య, కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు కూర్మారావు, ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డివైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు కార్యవర్గ సభ్యులు హరీష్, గోపాల్, నరసింహారెడ్డి, సుధీర్ కుమార్, మరియు కాలనీ మాజీ ప్రధాన కార్యదర్శి నరసరాజు,పార్టీ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

# గిరిజన సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## – స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**
గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో గిరిజన చెంచు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి సభాపతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న గిరిజన చెంచులకు పక్కా ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పక్క ఇండ్లను నాణ్యతతో కూడుకునే విధంగా నిర్మాణాలు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీలో ఇప్పటికే 7 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, 10 లక్షల రూపాయలతో అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అందజేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నదో మీ అందరికీ తెలుసునని, గత ప్రభుత్వ పెద్ద మొత్తంలో 8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిన వేశారని, నెలకు 6500 కోట్ల వడ్డీని



చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళమని పెళ్ళిలో తులం బంగారం కూడా వచ్చేదని ఇట్టి విషయాలు మీరు అర్థం చేసుకోవాలని స్పీకర్ తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగుపడగానే మీకు ఇస్తామన్న అన్ని హామీలను అమలు చేస్తామని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... గిరిజన చెంచులకు ఇల్లు కలిగి ఉండడం ఒక కళ అన్నారు. జిల్లాకు గిరిజనుల కోసం 521 ఇళ్ళను ప్రత్యేక కోటా కింద మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీవాసులకు 29 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పకడ్బందీగా నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పట్టాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, డిటి డబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నూతన మంచినీటి పైపులైన్ ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం



**బోయిన్ పల్లి, నవంబర్ 21. (ప్రజా జ్యోతి):**
కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో హాస్మత్‌పేట్ ముస్లిం బస్తీ అబ్రార్ నగర్‌లో మంచినీటి సరఫరా కోసం నూతన పైపులైన్ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ నరసింహ యాదవ్ బస్తీవాసులతో కలిసి ప్రాంతంలో ప్రాదయాత్ర నిర్వహించి ప్రజలకు ఎదురవుతున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునే దిశగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ జాఫర్, గిరి, ప్రకాష్, జిహెచ్ఎంసి శానిటేషన్ డిపార్ట్మెంట్ జవాన్ రాజు, ఎస్ఎఫ్ఏ శ్రీనివాస్ గౌడ్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కృష్ణ ఉస్మాన్, సర్వర్, బాబా, అజీమ్ మామూ, అబ్దుల్, సాజిద్, రఫీక్, నజ్జు, సిరాజ్ భాయ్, ఖాదర్, ఫయాజ్, నాశ్రీన్, హర్షద్, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇటీవలే భారీ మెజారీటితో ఎమ్మెల్యేగా గెలిచిన వి నవీన్ యాదవ్ ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హైదరాబాద్ యూసుఫ్ గూడా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టిందన్నారు. నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపులో ఎంతో కష్టపడి పని చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సైతం కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, మారబోయిన సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# చెస్ పోటీలో జిల్లాకు ద్వితీయ బహుమతి



**ధారూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి)**
రంగారెడ్డి జిల్లా కేశంపేట్ షాద్ నగర్ లో నిర్వహించిన చెస్ పోటీలలో వికారాబాద్ జిల్లాకు ద్వితీయ బహుమతి లభించింది. మండల పరిది ,లోని గట్టే పల్లి గ్రామానికి చెందిన ఓగులాపురం విష్ణువర్ధన్, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మంబాపూర్ లో ఎనిమిదవ తరగతి చదువు తున్నాడు. జిల్లా స్థాయిలో జరిగిన చెస్ పోటీలలో పాల్గొని వికారాబాద్ జిల్లాకు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లి దండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ ను అభినందించారు.

# వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి బదిలీ

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21(ప్రజా జ్యోతి):**
సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి రాచకొండలోని మహేశ్వరం జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) గా బదిలీ అయ్యారు. హైదరాబాద్ సౌత్ జోన్ డి సి పి గా విధులు నిర్వహిస్తున్న స్నేహ మెహెరా వికారాబాద్ జిల్లా ఎస్పీగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# భక్త ఆంజనేయ కృప అందరిపై ఉండాలి

## అన్నదానం మహాదానం



**యాలాల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి**
భక్త ఆంజనేయ స్వామి కృప అందరిపై ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యాలాల మండల ప్రజలతోపాటు తాండూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నామన్నారు ధ్వజస్తంభ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ శేఖర్ చారి అన్నారం పాండు గౌడ్ కృష్ణయ్య నర్సింలు యాదయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## “కో పైలట్”కొత్త ఏఐ ఉపాధ్యాయులకు సులభంగా వేగంగా సమగ్రమైన లెసన్ ప్లాన్స్

**-రూపొందించేందుకు ఉపయోగపడుతుందని ధారూర్ మండల విద్యా అధికారి శ్రీనివాస్ రెడ్డి.**





**ధారూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి)**

కేజీబీవీ ధరూర్ లో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్ష “కోపైలట్ ఏఐ ఆధారిత లెసన్ ప్లాన్ టూల్” శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.మండలంలోని అన్ని జడ్పిహెచ్ఎస్ లు మరియు ఎంపీ.యుపిఎస్ లు కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలోశుక్రవారం నాడు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.“కో పైలట్”అనే కొత్త ఏఐ టూల్ ద్వారా ఉపాధ్యాయులు సులభంగా.వేగంగా. సమగ్రమైన లెసన్ ప్లాన్స్ రూపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ధారూర్ మండల విద్యా అధికారి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు ఉత్సాహభరితమైన సందేశాన్ని అందించారు.కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ స్రవంతి.మండలంలోని అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.శిక్షణ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ జిల్లా ఇంచార్జ్ నాగరాజ్.సీనియర్ మెంటర్ తుల్జప్ప.మెంటర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల అభ్యాసం.. సమాజ నిర్మాణానికి దోహదం!

**-ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు**



**మేడ్చల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**

పుస్తకాలను అభ్యసించడం ద్వారా భవిష్యత్తు నిర్మాణానికి కావాల్సిన శక్తి పాఠకులలో నిర్మించబడుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యనిర్వాహన అధికారి కాంతమ్మ అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని సంస్థ చైర్మన్ బొంగులూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యనిర్వాహన అధికారి జి. కాంతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజు పుస్తక పఠనం చేసి కొత్త పదాలను నేర్చుకుంటూ జ్ఞాన నివిస్తరించుకోవాలని సూచించారు. లైబ్రరీలు విజ్ఞానానికి ప్రధాన కేంద్రాలు అని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి లోతైన అధ్యయనం చేసిన అనంతరం భారత రాజ్యాంగాన్ని నిర్మించాలని గుర్తు చేశారు. విద్యార్థులు, పోటీ పరిగి లక్షలకు సిద్ధమయ్య అభ్యర్థులు గ్రంథాలయాల్లో ఉన్నటువంటి జ్ఞాన సంపదను వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి, గ్రంథాలయ కార్యదర్శి సురేష్ బాబు, లైబ్రరీయన్ నాగవేణి, రాఘవేంద్ర, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

**వనం గంగయ్య గిరిజన అభివృద్ధి సేవా సంస్థ అధ్యక్షుడు**



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**

అర్హులైన ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని గిరిజన అభివృద్ధి సేవా సంస్థ అధ్యక్షుడు వనం గంగయ్య ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కి వినతి పత్రం అందజేశారు.సరూర్నగర్ మండలం మనసురాబాద్ లోని సర్వే నెంబరు 4,5 లో గల ప్రభుత్వ స్థలంలో గత 18 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్నామని,ప్రభుత్వం ఆ స్థలంలో డబల్ బెడ్రూమ్స్ ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇవ్వడంతో అక్కడ నుండి మమ్మల్ని పంపించడం జరిగిందన్నారు.అనంతరం రెవిన్యూ సిబ్బంది ఎంక్వయిరీ చేసి మీ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పడం జరిగిందన్నారు.ప్రస్తుతం మనసురాబాద్ లో నివసిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల చదివిస్తున్నామని,నెల నెల ఇంటి అద్దె కట్టలేని దయనీయ స్థితిలో తామున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని సుమారు185 మంది నిరుపేదలు ఉన్నారన్నారు.వారందరికీ ఎల్బీనగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.గిరిజన అభివృద్ధి సేవా సంస్థ అధ్యక్షుడు కండేలా వెంకటేశ్వర్లు వీరికి మద్దతు ప్రకటించారు.కార్యక్రమంలో మారయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గురు తేగ్ బహదూర్ జయంతి ఉత్సవాలకు పద్మారావు గౌడ్‌ను ఆహ్వానించిన



**సికింద్రాబాద్, నవంబర్ 21(ప్రజా జ్యోతి ):**

సితాఫలమండీ గురుద్వారా సాహెబ్ ప్రభంధక్ కమిటీ సభ్యులు శుక్రవారం సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 25న నిర్వహించనున్న గురు తేగ్ బహదూర్ జయంతి%-%బైసాఖి ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా పాల్గొనాలని కోరుతూ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా వారికి పద్మారావు గౌడ్ ధన్యవాదాలు తెలియజేస్తూ, సిక్కుల సేవా కార్యక్రమాలు, ధార్మిక వేడుకలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్, యువ నేత రామేశ్వర్ గౌడ్‌తో పాటు గురుద్వారా అధ్యక్షుడు ప్రతాప్ సింగ్, కార్యదర్శి రంజీత్ సింగ్, పింకీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్న

**కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**

హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి డివిజన్‌లోని హైకోర్ట్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ హైకోర్ట్ కాలనీలోని పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యి చాలా కాలం కావడంతో భారీ వాహనాలు వెళ్తుండటంతో రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనదారులకు, కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కావున కాలనీలోని అవసరమైన వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ నా వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హై కోర్ట్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఎస్టిమేట్లు వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఈ దామోదర్, ఏఇ హేము నాయక్, కాలనీ అధ్యక్షులు బి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె. మోహన్‌రెడ్డి, కార్యదర్శి జి. సూర్యప్రకాష్, సభ్యులు పీ. వెంకటేశ్వరరావు, టి. నాగరాజు, సి. వి. వి. ప్రసాదరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త హైమద్‌ను పరామర్శిస్తున్న కార్పొరేటర్ ముద్దం

**బోయిన్ పల్లి, నవంబర్ 21.(ప్రజా జ్యోతి):**

ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్త ఎల్.బీ. నగర్‌లో నివసిస్తున్న హైమద్ నాన్న మూడు రోజుల క్రితం అనారోగ్యంతో కన్నుమూశారు.

శుక్రవారం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వారి నివాసానికి చేరుకుని హైమద్, ఉమర్, సిరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సాంత్వన తెలిపారు. డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.





# డిజిటల్ వలలో సమాజం - తస్మాత్ జాగ్రత్త

**శేరిలింగంపల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**

సైబరాబాద్ డిజిటల్ ప్రపంచం మన జీవితాలను సుగమం చేసింది. అరచేతి వేళ్లలో ప్రపంచాన్ని మన ముందుకు తెచ్చింది. నిజమే.. నాణేనికి మరోవైపు మానవాళి పెన్నడూ చూడని కొత్త సవాళ్లను చూస్తోంది.ఆన్‌లైన్ బెట్టింగ్, డీప్‌ఫేక్ వీడియోలు, రొమాన్స్ స్కామ్‌లు, పిల్లలపై ప్రభావం చూపే గేమ్‌లు, వీడియోలు ఇలా ఇవన్నీ కుటుంబాలపై ప్రభావం చూపుతున్నాయి. మరీ ముఖ్యంగా యువత, చిన్నారులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. కనిపించని నేరగాళ్లు ఇప్పుడు స్క్రీన్‌ల వెనుక నుంచే మన జీవితాల్లోకి చొరబడి మోసాలు, నయ/నయా వంచన, అలజడి సృష్టిస్తున్నారు .ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల చాలామంది అప్పుల్లోకి కూరుకుపోతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. తద్వారా కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది. దేశ సమగ్రతకే ముప్పువాటిల్లే ప్రమాదం పొంచి ఉంది.చిన్న మొత్తాలతో సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనం.. చాప కింద నీరులా మెల్లగా వేల్లూరుకొని మొత్తంగా బెట్టింగ్ లలో డబ్బులు పోగొట్టుకుని పరిస్థితి వస్తుంది.బెట్టింగ్ అనేది ఏ రూపంలో ఉన్న అది ఒక వ్యసనం. డబ్బు సంపాదించే సాధనం కాదని గుర్తుంచుకోవాలి.రాత్రిళ్లు ఫోన్లకు అతుక్కుపోయి నిద్ర ను కోల్పోవడం, తద్వారా ఆరోగ్యం దెబ్బతినడం, చదువులో ఏకాగ్రత లోపించడం, పని లో ఉత్పాదకత తగ్గడం పరిపాటిగా మారింది.

మరోవైపు డీప్‌ఫేక్ వీడియోలు మనుషుల వ్యక్తిగత గౌరవాన్ని, జీవించే హక్కును ధ్వంసం చేసే స్థాయికి చేరింది. ఒక ఫోటో, లేదా ఒక వీడియో ఉపయోగించి నకిలీ వీడియోలు తయారు చేసి బ్లాక్‌మెయిల్ చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మహిళలు, యువత ఈ సమస్యతో తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.సోషల్ మీడియాలో హాయ్.. హలో.. స్నేహాలతో మొదలై.. రొమాంటిక్ మోసాలతో ముగుస్తున్నాయి. మొదట స్నేహం, ఆపై విశ్వాసం చివరికి మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలతో బెదిరింపులకు దారితీస్తోంది. ఉద్యోగాల పేరుతో, విదేశాలలో ఉన్నత అవకాశాల పేరుతో నకిలీ ప్రకటనలు చూపించి డబ్బులు వసూలు చేసే వారు లేకపోలేదు. చదువు పూర్తిచేసిన వారే వారికి ఎక్కువగా లక్ష్యంగా మారుతున్నారు. గుర్తుంచుకోండి లిమీ ఆశ నే వారి పెట్టుబడి. చేప ఎరకు ఆశపడి గాలానికి చిక్కినట్లు.. మీరు ఆశతో మోసగాళ్ల వలకు చిక్కుతున్నారో.. ఒక్కసారి వివేకంతో ఆలోచించండి. తస్మాత్ జాగ్రత్త !పిల్లలకు ప్రమాదకర ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు బ్లూ వేల్ ఛాలెంజ్, పెద్ద సమస్య. స్వయం హాని, అదృశ్యం, ప్రమాదకర స్టంట్లకు పిల్లలను ప్రేరేపించే ఈ ఛాలెంజ్‌లు తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతున్నాయి. కొన్ని సామాజిక మాధ్యమాల్లో సీక్రెట్ టాస్క్ర్ రౌండ్, లాస్ట్ లెవెల్ ఛాలెంజ్' వంటి పేర్లతో లింకులు షేర్ అవుతున్నాయి. మొదట సాదాసీదా పనులు ఇవ్వడం, తర్వాత మెల్లగా ప్రమాదకర చర్యల వైపు పిల్లలను నెట్టడం ఈ మోడల్‌లో ప్రధాన లక్షణం.



**సైకాలజిస్టులు చెబుతున్నట్టు..**

ఒంటరితనం, స్నేహం కోసం తపన, గేమింగ్‌పై ఆసక్తి ఉన్న పిల్లలు ఈ వలలో పడే అవకాశం ఎక్కువ. కొందరికి ఇది గేమ్‌లా అనిపించినా, చివర్లో తీవ్రమైన మానసిక ఒత్తిడికి, స్వయం హాని ఆలోచనలకు దారితీస్తున్నాయి.యువతలో కనిపిస్తున్న కొత్త ఆన్‌లైన్ వ్యసనాలు వారి ఆరోగ్యాన్ని, భవిష్యత్తుకూ ప్రశ్నార్థకం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో స్టంట్లు,రీల్స్ కోసం రిస్క్ తీసుకోవడం వారి ప్రాణాలకే ముప్పు తెస్తోంది. తద్వారా వారి తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుచుతున్నారు.డెలివరీ సర్వీసెస్/ సేవలను వాడి అక్రమ వస్తువులు పంపించే నేరాలు ఇటీవల వెలుగు చూస్తున్నాయి. ఇంటివద్దకే వచ్చే ప్యాకేజీలను నేరగాళ్లు కొత్త మార్గంగా ఉపయోగిస్తున్నారు. సెక్స్టార్షన్ కేసులు అతి వేగంగా పెరుగుతున్నాయి .ఫోటోలు తీసి బెదిరించడం వల్ల చాలా మంది భయంతో బయటకు చెప్పుకోలేక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.పెట్టుబడి మోసాలు,నకిలీ లింకులు, నమ్మదగినట్లుగా కనిపించే గ్రూపులుఇవన్నీ ఆర్థికంగా, మానసికంగా ప్రజలను కుంగదీస్తున్నాయి.అలాగే లోన్ యాప్‌లు, మైక్రో ఫైనాన్స్ జోలికి వెళ్లకపోవడం ఉత్తమం. యువత అత్యవసర నిమిత్తం తీసుకున్న మొత్తాలకు వడ్డీ మీద వడ్డీ,చక్రవడ్డీ వేసి యువత నడ్డి విరుస్తున్నారు.నకిలీ గుర్తింపు అప్డేట్ కేంద్రాల ద్వారా వ్యక్తుల బయోమెట్రిక్ డేటాను దోచుకునే ఘటనలు పెరుగుతున్నాయి.ఈ డేటాను నేరస్తులు ఉపయోగించుకునే వీలుంది.గేమింగ్ వేదికల్లో బహుమతుల పేరుతో చిన్నారుల సమాచారాన్ని తస్కరించడం జరుగుతోంది.ఈ సమస్యలన్నీ డిజిటల్ ప్రపంచం తెచ్చిన కొత్త సవాళ్లు. వీటిని నివారించడానికి అప్రమత్తత, అవగాహన, జాగ్రత్త అనేవే నిజమైన రక్షణ.గుర్తుంచుకోండి.. టెక్నాలజీ/సాంకేతికత రెండు వైపులా పదునైన ఆయుధం. దాన్ని మీరు ఎలా వినియోగించుకుంటారో అది మీ విజ్ఞత.

# మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ ముందుంటా

**- రామ్ నరేష్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**

**కూకట్ పల్లి, నవంబర్ 21(ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 12లో రూ.50 లక్షల అంచనాతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు, సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే



అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**-ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :**

త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని నాగమ్మ కాలనీ లో మంజీరా పైప్ లైన్ లేక త్రాగునీరు సమస్య ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కి తెలియచేయగా కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి, సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్రాగునీరు కోసం మంజీరా పైప్ లైన్ నిర్మించే విషయాన్ని ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో మంజీరా పైప్ లైన్ సాంక్షన్ చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



శివరాజ్ గౌడ్, నరసింహులు, ప్రకాష్, సాయిలు, మన్యం, ప్రేమ్, మదన్, నారాయణ, నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ విద్యార్థి నాయకుడుకి 14 రోజుల రిమాండ్

**సికింద్రాబాద్, నవంబర్ 21(ప్రజా జ్యోతి ):**



ఓయూ క్యాంపస్‌లో జరిగిన ఘటన నేపథ్యం లో ఏ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి నాయకుడు ఉప్పల్ ఉదయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లి బెదిరించి, దుర్భాషలాడినట్టుగా వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఓయూ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.తర్వాత కోర్టుకు హాజరు పరిచిన పోలీసులు, విచారణ అనంతరం కోర్టు ఉప్పల్ ఉదయ్‌కు 14 రోజుల న్యాయ రిమాండ్ విధించారు .ఈ ఘటన పై విశ్వవిద్యాలయం అధికారులు, విద్యార్థి సంఘాల మధ్య ఉద్రిక్తత నెలకొంది.

# గాంధీ ఆసుపత్రిలో నవజాత శిశువుల అవగాహన కార్యక్రమం




**సికింద్రాబాద్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి ):**

గాంధీ ఆసుపత్రి ఎన్ఐసీయూ విభాగంలో చికిత్స పొందుతున్న నవజాత శిశువుల తల్లుల కోసం అవగాహన కార్యక్రమాన్ని వైద్య బృందం నిర్వహించింది. ఈ సందర్భంగా నవజాత శిశువుల్లో కలిగే వివిధ అనారోగ్య పరిస్థితులు, వాటి లక్షణాలు, నివారణ చర్యలపై వైద్యులు తల్లులకు సమగ్రమైన సమాచారాన్ని అందించారు.

తల్లులు అడిగిన సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇస్తూ శిశువుల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కే. వాసుదేవ్, డాక్టర్ జి.ఎన్. జాన్, డాక్టర్ విజయ మోహన్, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# చలి పులికి స్వేటర్లు కై రోడ్ ప్రక్కల షాపులకు జనం పరుగులు.

**బోయిన్ పల్లి,నవంబర్ 21.(ప్రజా జ్యోతి):**
రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్నందున, ప్రజలు స్వెట్టర్లు ఇతర వెచ్చని దుస్తుల కోసం ఎక్కడ పడితే అక్కడ స్వెట్టర్లు కొనుగోలు చేయడానికి గుంపులు గుంపులుగా రోడ్ ప్రక్కన వున్నా స్వెట్టర్లు దుకాణాల కు పరుగులు తీస్తున్నారు దీంతో ట్రాఫిక్ జామ్ కు కారణం అవుతున్నారు, చలి పులి ని ఆసరాగా చేసుకుని ఇదే అదునుగా స్వెట్టర్లు విక్రయదారులు రోడ్ల ప్రక్కన ఎక్కడపడితే అక్కడ ఇబ్బది ముబ్బడిగా చిన్న పాటి దుకాణాలను ఏర్పాటు చేస్తూ ప్రధాన రహదారులకు ప్రక్కనే మూడు వందలనుండి ఐదు వందల వరకు క్రయ విక్రయాలు సాగిస్తున్నారు ఈ వ్యాపారస్తులు స్వెట్టర్లు అమ్మడానికి విక్రయదారులు పెద్ద శబ్దం తో అరుస్తుండటం తో ఒక్కసారిగా ఏమి జరుగుతుందోనని ఆదారిలో వెళ్లే వాహనదారులు భయ భ్రాంతులకు గురిఅవుతుండగా స్వెట్టర్లు అవసరం వున్నవారు రోడ్లపైనే వాహనాలు నిలిపి కొనుగోలు చేస్తూ ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగేలా వ్యవహరిస్తున్నారు , చలి తీవ్రతను తట్టుకోవడానికి ఇది అవసరమని భావిస్తూ ప్రజలు కొనుగోలు చేస్తున్నారు దీంతో దుస్తులకు డిమాండ్ పెరిగింది. గత రెండుమూడు రోజులుగా , డిమాండ్‌కు అనుగుణంగా స్వెట్టర్ల వ్యాపారం కూడా గణనీయంగా పెరిగింది. ఇదే అదునుగా స్వెట్టర్లు విక్రయదారులు ప్రజలను అందినకాడికి దోచుకుంటున్నారు అంతే కాకుండా వీరు ప్రధాన రహదారులు ప్రధాన చౌరస్తాలకు ప్రక్కన క్రయవిక్రయ లు



సాగిస్తుండటం తో ప్రతి రోజు ట్రాఫిక్ జాం అవుతున్నది దీంతో విద్యార్థులు వ్యాపారస్తులు , ఉద్యోగులు తమ పనులు ముగించుకుని ఇండ్లకు వెళ్లే సమయాలలో ట్రాఫిక్ జామ్ అవుతుండటం తో అవస్థలు పడుతున్నారు . చలి కారణంగా ప్రజలు తమను తాము వెచ్చగా ఉంచుకోవడానికి స్వెట్టర్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఈ అధిక డిమాండ్‌కు అనుగుణంగా బోయినపల్లి సుచిత్ర మేడ్చల్ రోడ్ , తిరుమలగిరి , తాడ్ బంధు చౌరస్తా , ప్రాంతాలలో అనేక కొత్త స్వెట్టర్ విక్రయాల దుకాణాలు తెరుచుకున్నాయి. నేటితరం యువత స్టైల్‌తో పాటు చలి నుంచి రక్షణ పొందేందుకు కూడా స్వెట్టర్లను ధరిస్తున్నారు, ఈ నేపథ్యం లో బోయినపల్లి ప్రధాన రహదారులలో సాయంత్రం అయిందంటే చాలు స్వెట్టర్లు కోసం ప్రజలు అక్కడికి చేరుకుంటున్నారు దీంతో ఈ ప్రాంతాలలో ఓ జాతర వాతావరణం నెలకొంటున్నది .

# ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడిగా నూతనంగా నియమించబడ్డ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్క



రించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, కైలాష్ కుమార్, అనంతరం ఇరువురి భేటీలో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

# బోలా శంకరుడికి ఘన పూజలు భక్తులతో కలకలలాడిన ఆలయం



**బోయినపల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**
కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా న్యూ బోయినపల్లి శివనగర్ శివాలయంలో గురువారం రాత్రి భక్తిపూర్వకంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం దీపాలతో దివ్యంగా వెలిగిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ భోళాశంకరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. అనంతరం మాట్లాడుతూ కార్తీకమాసంలో శివపూజలు చేస్తే భగవంతుని కరుణ కటాక్షాలతో భక్తుల కోరికలు నెరవేరుతాయని అన్నారు.కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, అరుణ్ యాదవ్, ఓం ప్రకాష్ యాదవ్, పెరుమాళ టెంపుల్ ట్రస్ట్ సభ్యులు దర్శ రవి కుమార్, బీజేపీ నాయకులు వెంకటాచారి తో పాటు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతంగా చదవాలి

**-బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి**
**-పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత**
**-ప్రణాళిక బద్ధంగా చదవడంతో ఉత్తమ ఫలితాలు**

**యాచారం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**
పదవ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు మునిసిపాలిటీల్లో ఈ ఏడాది ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీలో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు మొదట లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని చెప్పారు. స్టడీ మెటీరియల్ పబ్లిక్ పరీక్షలకు



దోహదపడేలా ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. స్టడీ మెటీరియల్ తో ప్రతి ఒక్కరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని చదువుకున్న పాఠశాలకు టీచర్లకు తల్లిదండ్రులకు వన్నె తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, భిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, చెరుకూరి రవీందర్, మడుపు గోపాల్, పున్నమి రాము, సద్దాం, ఏంపల్ల ఉపేందర్ రెడ్డి, సామల శ్రీనివాస్ రెడ్డి, మంగ ఐలేష్, ఓరుగంటి రాములు గౌడ్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట అభివృద్ధికి రింగ్ రోడ్ అవసరం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య డిమాండ్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి)**
జగద్గిరిగుట్ట డివిజన్ అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తోనే జరిగినది దేవ బస్తి నుండి షాపూర్ నగర్ వాటర్ ట్యాంక్ వరకు రింగ్ రోడ్ ఏర్పాటు చేయాలి మాజీ కౌన్సిలర్ కూడా వరమ్మ ఐలయ్య జగద్గిరిగుట్టలో వీరప్ప నగర్ పక్క నుండి హెచ్ఎండిఏ వారు నిర్మిస్తున్న రోడ్డును కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య రోడ్డును పరిశీలించారు ఈ రోడ్డు దేవ బస్తి నుండి మద్దుమ్మగర్ రోడ్మేస్త్రి నగర్ పక్క నుండి ఎల్బీనగర్ షాపూర్ నగర్ పక్క వరకు రింగ్ రోడ్డు లాగా నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు దేవమ్మ బస్తి నుండి వెంకట్రాం రెడ్డి నగర్ గాంధీ నగర్ రోడ్డు లింకుగా రోడ్డు ఏర్పాటు చేయాలని అన్నారు ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చారు గత ప్రభుత్వం అభివృద్ధిని పట్టించుకోలేదని జగదీర్ గుట్టకు గురుకుల పాఠశాలలు మంజూరైన పట్టించుకోలేదని మంజూరైన పాఠశాలలు



ఆర్టీసీ డిపో ప్రభుత్వ ఆస్పటల్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ద్వారా నిర్మించి తీరుతామని గతంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలోని రోడ్డు డేనేజ్ పనులు జరిగినాయి అని అభివృద్ధి కాంగ్రెస్ తోటి సాధ్యమని అన్నారు శేఖర్ మంగ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ బస్తి ప్రజలు పాల్గొని వివరించారు

# జాగృతి జనం బాట

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**
జాగృతి జనం బాట కార్యక్రమంలో సందర్భంగా శుక్రవారం నాడు ఎల్ బీ నగర్ చౌరస్తాలో మలి దశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ జాగృతి యువ నాయకులు



పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ దూకుంట్ల నరేష్ ప్రజాపతి చల్వ చారి రాష్ట్ర కార్మిక సంక్షేమ అధ్యక్షులు ఆవుల సురేందర్ వివిధ విద్యార్థి సంఘాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ సుభిక్షంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రాంపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- దళారులను నమ్మి రైతులు ఎవ్వరు మోసపోవద్దు
- ప్రభుత్వం అందించే మద్దతు ధరకే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి







**తలకొండపల్లి నవంబర్21 (ప్రజాజ్యోతి):**
రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు.రాంపూర్ గ్రామ రైతుల కోసం సింగిల్ విండో డైరెక్టర్ నయూమోద్దీన్,మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి,నాయకులు కాకి కృష్ణలు కలిసి రైతుల ఆకాంక్ష మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి అలాగే పిఏసిఎస్ చైర్మన్‌లకు రాంపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇటీవల విన్నవించారు.వెంటనే స్పందించి రైతుల ఆకాంక్ష మేరకు ఏఎంసీ మార్కెట్ కమిటీ పాలకమండలి,మరియు పిఏసిఎస్ పాలకమండలితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పిఏసిఎస్ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన రాంపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరి కాయలు కొట్టి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుక్రవారం ప్రారంబించారు.అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దత్తు ధర పొందాలని వారు కోరారు.రైతులు వరి ధాన్యాన్ని 17శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన తెలిపారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలుగనీయ కుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాకాలం ఎ. గ్రేడ్ రకానికి రూ .2389, సాధారణ రకానికి రూ 2369 మరియు సన్నరకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూ. 500 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రైతులు తేమ శాతం కలిగిన,స్వచ్ఛమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచిం చారు.దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయం జరిపితే రైతులకు నష్టాలు తప్పుతాయని పేర్కొన్నారు.తదనంతరం మండలంలో నెలకొన్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తిప్పలు లేకుండా సంబంధిత అధికారులు ఫర్మిషన్ ఇవ్వాలని అధికారులకు సూచించారు.ప్రజా సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో కూడా ఇబ్బంది లేకుండా అన్నింటిలో జాగ్రత్తలు తీసుకొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనరసింహ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,రాంపూర్ సింగిల్ విండో డైరెక్టర్ నయుమోద్దీన్,గ్రామ మాజీ తాజా సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి,రాంపూర్ గ్రామ మాజీ ఎంపీటీసి తిక్కల వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు రమాదేవి,నాయకులు అంజయ్య గుప్త,తిరుపతి రెడ్డి, హరిమోహన్ రెడ్డి,డేవిడ్,అవాంచ నరసింహా రెడ్డి,కృష్ణ రెడ్డి,శ్రీశైలం, యాదగిరి,సుదర్శన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,పెంటయ్య,వెంకటేష్ ,శివ,రాజేందర్, పర్వతాలు తదితరులు ఉన్నారు.

# తప్పుడు రిజిస్ట్రేషన్ సహకరించిన ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ సస్పెండ్

**-పార్కును కబ్జా చేసేందుకు చూసిన వ్యక్తులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి,-కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో వినియోగంలో ఉన్న చత్రపతి శివాజీ పార్కును అక్రమంగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి రిజిస్ట్రేషన్ లను వెంటనే రద్దు చేయాలని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీ వాసులతో కలిసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ శ్రీపురం కాలనీలో సుమారు 5 వేల గజాల స్థలాన్ని పార్కు కోసం మరియు కొన్నిచోట్ల కమిటీ హాల్ కోసం, క్రీడా ప్రాంగణం కోసం స్థలాలను వదిలి పెట్టడం జరిగింది. అందులో భాగంగా పార్కు స్థలములో ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలు వెచించి పార్కు స్థలమును అభివృద్ధి చేయడం జరిగింది.అట్టి స్థలములను కొందరు వ్యక్తులు వనస్థలిపురం ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ తో కలిసి అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఇట్టి సమస్యను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ వెంటనే ఇట్టి సమస్యను తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి మరియు ఎంపీ చొరవతో పూర్తి స్థాయిలో విచారణ జరిపించి తప్పుడు రిజిస్ట్రేషన్ కు




సహకరించిన ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ ను వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది మరియు త్వరలోనే ఇట్టి రిజిస్ట్రేషన్ పత్రాలను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేయడం జరిగింది, అలాగే తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తుల పైన చట్టపరమైన మరియు న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరడం జరిగింది.ఇట్టి రిజిస్ట్రేషన్ సమస్యను వెంటనే పరిష్కరించిన గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ముత్యమ్ రావు, మహేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి,సికిందర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి,విఠల్ రెడ్డి, అరవింద్ రెడ్డి,పాండు రంగం, వెంకట్ రెడ్డి, రాజేందర్, వెంకట్ రమణారెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నరసింహారెడ్డి,విద్యాదర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నర్సింగ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ... స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోష ంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప,చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ స్వామి, కొండా విజయ్,కే రాంచందర్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, నరేందర్,కిరణ్, అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు

# చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్ రెడ్డి

**-సహకార సంఘం అభివృద్ధికి మరింత కృషి**

**యాచారం, నవంబర్ 21(ప్రజాజ్యోతి):**



కోర్టు ఆదేశానుసారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా తిరిగి తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పిఏసిఎస్ లో మాట్లాడారు. సహకార సంఘం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పారు. సహకార సంఘం చైర్మన్ విషయంలో జిల్లా డిసిఓ కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి ఇన్ని రోజులుగా ఆర్డర్ ఇవ్వకుండా అడ్డుకున్నారని చెప్పారు. అధికార పార్టీకి చెందిన కొందరు తనపై లేనిపోని విమర్శలు, ఆరోపణలు చేశారని వాటికి భయపడే అవసరం లేదన్నారు. సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో కొనసాగిస్తూనే రైతులకు ప్రయోజనం చేకూర్చడంలో ముందుంటానని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కరించడంలో నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం పనిచేయడమే తన లక్ష్యమన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు

-ఐక్యతతో ముదిరాజ్ హక్కులు సాధించుకుందాం.

- ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు.





కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ చౌరస్తాలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం సంఘ మత్స్యకారుల ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను పెద్ద ఎత్తున పాల్గొని జెండాను ఆవిష్కరించారు కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం మహాసభ నాయకులు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా గుమ్మల స్వామి, కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలతో పోలిస్తే మత్స్యకారులు అధికంగా ఉన్నారని, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులకి ప్రభుత్వం 1000కోట్ల నిధులు సమకూర్చాలని,తెలంగాణ మత్స్య శాఖకి 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులను వెంటనే ఆదుకోవాలని, సామాజికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులను తక్షణమే బిసి- డి నుండి బిసి- ఎ మార్చాలని,బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించి,అందులో ముదిరాజులకు జనాభా ప్రతిపాదికన ఎక్కువ సీట్లు కేటాయించాలని, ప్రతి సొసైటీ కి ఉచిత చేప పిల్లల పంపిణీ పేరుతో నాసిరకం చేపలను పంపిణీ చేస్తున్నారు దానికి బదులుగా నగదు బదిలీ చేయాలని,రాష్ట్రంలో మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాటం చేద్దామని, మనమందరం ఐక్యతతో మన హక్కులను సాదించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి ముదిరాజ్ , ఆగం పాండు ముదిరాజ్, కోల రవీందర్ ముదిరాజ్, పెంటయ్య ముదిరాజ్, గుమ్మడి మధుసూదన్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు రామకృష్ణ ముదిరాజ్, సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, గరిగే శేఖర్ ముదిరాజ్, మానయ్య ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, బక్కని పాండురంగ ముదిరాజ్, తోడేటి సత్యం ముదిరాజ్, గంజి ఉదయ్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, శివ ముదిరాజ్, కృష్ణవేణి ముదిరాజ్, నాగమణి ముదిరాజ్, పద్మా ముదిరాజ్, రవి ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, శ్యామ్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, భాస్కర్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్ పెద్ద ఎత్తున సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రేపే రాక్ టౌన్ సొసైటీ ఎన్నికలు

-బరిలో రెండు ప్యానెళ్ళు,-పోటా పోటీగా ఎన్నికల ప్రచారం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి నియోజకవర్గంలోని రాక్ టౌన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీకి ఈనెల 23న ఎన్నికలు జరగనున్నాయి. ప్రతిష్టాత్మకమైన ఈ సొసైటీ ఎన్నికల్లో పోటీ పడుతున్న రెండు ప్యానెళ్ళు హోరా హోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఒకటి కొండల్ రెడ్డి ప్యానెల్ కాగా మరొకటి వినోద్ రెడ్డి ప్యానెల్ బరిలో ఉన్నాయి. మొదటి ప్యానెల్ లో అధ్యక్షుడిగా కొంతం కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అర్ధం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య, సంయుక్త కార్యదర్శిగా మిర్యాల నరేష్ కుమార్, కోశాధికారిగా సూదిని రామచంద్రారెడ్డి పోటీ చేస్తుండగా రెండో ప్యానెల్ లో అధ్యక్షుడిగా ఎర్ర వినోద్ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా టి.మణిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎన్.సూర్యనారాయణ, కోశాధికారిగా జి.నాగరాజు పోటీలో ఉన్నారు. గత రెండు వారాలుగా అభ్యర్థులు కాలనీలో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ తమ మేనిఫెస్టోతో కూడిన కరపత్రాలతో ఓటర్లను ఒకటికి రెండుసార్లు కలుస్తూ...కాలనీలో అనేక ప్రధాన సమస్యలు పరిష్కారం కాలేదని, గత కమిటీ వారు సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని, మొత్తం సమస్యల పరిష్కారం, కాలనీ అభివృద్ధి కోసం మాకో అవకాశం ఇవ్వాలని కొండల్ రెడ్డి ప్యానల్ అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తుండగా, తాము గత ఎన్నికల్లో గెలిచిన కొన్ని పనులు చేశామని, మరోసారి అవకాశం కల్పిస్తే ప్రధాన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. ఏది ఏమైనా ఈ సొసైటీ ఎన్నికలు రసవత్తరంగా జరగబోతున్నాయి. ఒక ఇంటికి ఒక్క ఓటు ప్రకారం దాదాపు 800 ఓట్లు కలిగి ఉన్న ఈ సొసైటీకి జరుగుతున్న ఎన్నికల్లో తాము విజయం సాధించేందుకు రెండు ప్యానళ్ళు పోటీ పడుతున్నాయి. బరిలో ఉన్న అభ్యర్థులతో పాటు వారి అనుచరులు మూకుమ్మడిగా ప్రతీరోజు ఉదయం,సాయంత్రం వీదివీదినా తిరుగుతూ, ఇంటింటికీ, అపార్ట్మెంట్ లోని ఫ్లాట్ ఫ్లాట్ కూ వెళ్ళి తమ ప్యానెల్ అభ్యర్థులందరికీ ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. అదే విధంగా పొద్దున్నే వాకర్స్ ను, సీనియర్ సిటిజన్స్, యోగా సాధకులను, జిమ్ పార్కుల్లో స్థానికులను కలుస్తున్నారు. ప్రచారంలో ఒక అడుగు ముందున్న కొండల్ రెడ్డి ప్యానల్ అభ్యర్థులు గెలుపు దిశగా, ఈ సారి మార్పు కావాలని, కొత్త ప్యానెల్ ను గెలిపించాలని కోరుతున్నారు. ఈ సొసైటీ ఎన్నికల ప్రచార సరళి చూస్తుంటే సాధారణ ఎన్నికల వాతావరణాన్ని తలపిస్తోంది. రేపు ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సొసైటీ కార్యాలయం(కమ్యూనిటీ సెంటర్)లో జరుగుతున్న ఈ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు

# చేవెళ్ల నుంచి గచ్చిబౌలి నూతన బస్సు సర్వీస్

- శుక్రవారం బస్సు సర్వీసును ప్రారంభించిన మెహదీపట్నం డిఎం బివికె మూర్తి




చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి): చేవెళ్ల మొయినాబాద్ ప్రయాణికులకు టిజి ఆర్టిసి శుభవార్త తెలిపింది. ఎప్పటినుంచో ఈ ప్రాంతాలలో ఉన్న సాఫ్ట్వేర్ ఉద్యోగుల కోసం టీజీ ఆర్టీసీ హైదరాబాద్ సిటీ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ ఆదేశాలతో చేవెళ్ల నుంచి గచ్చిబౌలి వరకు బస్సు సర్వీసును మెహిదీ పట్నం డిపో మేనేజర్ బివికె మూర్తి మెట్రో డీలక్స్ సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. రూట్ నెంబర్ 593/316 మెట్రో డీలక్స్ బస్సు చేవెళ్ల మొయినాబాద్ అప్ప జంక్షన్ నార్సింగ్ జంక్షన్ ద్వారా సర్వీసు రోడ్డులో నేరుగా గచ్చిబౌలి వరకు ఉదయం ఒక ట్రిప్పు సాయంత్రం ఒక ట్రిప్పు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం బస్సు చేవెళ్లలో ఉదయం 7:45 సాయంత్రం 4.గంటలను గచ్చిబౌలి నుంచి ఉదయం 9.05 నిమిషాలకు సాయంత్రం ఐదు గంటల 5.25 నిమిషాలకు బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంటే ట్రిప్పుల సంఖ్య కూడా పెంచుతామని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉండాలి

-మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి



మొయినాబాద్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) భవన నిర్మాణ కార్మికులు సెంట్రింగ్ యూనియన్ కార్మికులు ఐకమత్యంగా కలిసి పని చేసుకోవాలని మొయినాబాద్ సిఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు మొయినాబాద్ మండలంలోని భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ కార్మికులు యూనియన్ అధ్యక్షుడు బుర్ర శంకరయ్య ఆధ్వర్యంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో సిఐ పవన్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా సిఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు చెడ అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడవాలని తెలిపారు కార్మికులంతా పనిచేసుకొని కుటుంబ సభ్యులతో ఉండాలని పేర్కొన్నారు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు సమస్యలు ఉన్నప్పుడు యూనియన్ ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తెలిపితే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపినట్లు యూనియన్ సభ్యులు తెలిపారు కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు బుర్ర శంకరయ్య ప్రధాన కార్యదర్శి రవి సాగర్ కోశాధికారి మౌనాకర్సాగర్ మేస్త్రీలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అభివృద్ధి, ప్రజా సంక్షేమం... ఇవే అభివృద్ధికి తారకమంత్రం

- : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) 126 - జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీ హిల్స్ కాలనీలో సుమారు 42.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న ఎనిమిది సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య అభివృద్ధి, ప్రజా సంక్షేమం...ఇవే అభివృద్ధికి తారకమంత్రమని, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తాన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిర్డీ హిల్స్ అధ్యక్షులు బండ మహేందర్, జనరల్ సెక్రటరీ దినేష్ , కోశాధికారి కె.వినోద్ యాదవ్, శోభా నాయక్ , శైలజ ,సురేందర్ రావు, నరేష్, మేకల రమేష్ , రవి, అనిల్, రాజు,ప్రభాకర్ ,విష్ణు, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపులు గౌడ్, శశిధర్ ముదిరాజ్, బ్రహ్మానంద చారి, పాపిరెడ్డి, ఆజం, బ్రహ్మానంద చారి, బీఎస్ఆర్ నాని, మెట్ల శ్రీను, విఠల్ , నాగరాజు, ముంతాజ్, గిరి, మనోజ్, కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, హనుమంతు, సాయిలు యాదవ్, బీరప్ప యాదవ్, పండరి, సంతోష్ యాదవ్, బీరప్ప యాదవ్, పండరి యాదవ్, హనుమంత్ యాదవ్, క్రిష్ణ, శ్రవణ్, నాగేందర్ యాదవ్, మహిళా నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ సి.డి.ఎం.ఎ ఆఫీస్

-మున్సిపల్లో పని చేసే కార్మికులకు కనీసం వేతనం 26000/- రూపాయలు ఇవ్వాలి.

-ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం.



**కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ రంగంలో పని ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26000/- అలాగే కార్మికుల సమస్యల పై నవంబర్ 26వ తేదీన ఛలో హైదరాబాద్ జయప్రదం చేయాలనీ, కార్మికులను కోరడం జరిగింది. సి.డి.ఎం.ఎ ఆఫీసు ముందు ధర్నాకు సంబంధంచిన వినతిపత్రని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్బీర్ అలీ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుయ్ కోలన్ గోపాల్ రెడ్డి,ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ మున్సిపల్ స్టాఫ్ %ఒ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీన ఛలో హైదరాబాద్ లో భాగంగా సి.డి.ఎం.ఎ ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమం ఉంది. అన్ని ఈ కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపల్ లో పని చేసే కార్మికులు హాజరై వారి సమస్యలు పరిష్కారం కోసం పెద్ద ఎత్తున్న కార్మికులు తరలి వస్తున్నారు అన్ని అన్నారు. మున్సిపల్లో పని చేసే కార్మికులకు కనీస వేతనం 26000/- రూపాయలు చేయాలనీ, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ లేని వారికీ కల్పించాలని, క్యాజువల్ లీవలు ఇవ్వాలని గత కెసిఆర్ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులు దేవుళ్లు అన్ని కచ్చితంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తాను అన్ని చేయలేదు అన్ని గుర్తుచేశారు. కెసిఆర్ గతంలో ఒడదాటేదాకా ఓడ మల్లన్న, ఒడదాటినంక బోడమల్లయ్య అన్నట్లు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయలేదు అన్ని అన్నారు. కెసిఆర్ మోసం చేసిండు అన్ని కాంగ్రెస్ ను గెలిపిస్తే, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మారచ్చిపోయారని, మాకు వేతనాలు పెంచక సుమారుగా 6సంవత్సరాలు అయింది అన్ని అన్నారు. వేతనాల సవరణ కాలం జూలై 22,2022కు అయిపోయింది అన్ని, కానీ ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పే రివిజన్ మాటే లేదు అన్ని కనుక వెంటనే కనీస వేతనము 26000/- చేయాలనీ వారు డిమైండు చేశారు. అలాగే నవంబర్ 26వ తేదీన జరగబోయే ఛలో హైదరాబాద్ కార్యక్రమనికి పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆశీ. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

– బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్



**చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి):**

ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ పై విచారణ కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్య అని చేవెళ్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ గర్వించదగ్గ నాయకుడు కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పరిపాలన చేతకాక ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కేవలం కేటీఆర్ మీద బురద జల్లడమే పనిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టుకుందని మండిపడ్డారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన కేటీఆర్ మీద లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపాలని చూస్తే తెలంగాణ సమాజం తిరగబడుతుందని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేస్ అనేది హైదరాబాద్ ఖ్యాతి కోసం తప్ప అందులో నయా పైసా అవినీతి లేదని అందరికీ తెలుసని గవర్నర్ వ్యవస్థని వాడుకొని కక్ష తీర్చుకోవడం సిగ్గుచేటు అన్నారు.

# బీజాపూర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు
- నిత్యం ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ముందుకు సాగనివ్వని అధికారులు





**మొయినాబాద్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**

ఎదురు ఎదురుగా వస్తున్న రెండు కారులు ఢీకొని ఇద్దరు మృతి చెంది మరో ఆరు మంది తీవ్ర గాయాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఘటన హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై జరిగింది. మొయినాబాద్ పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 7 గంటలకు చేవెళ్ల వైపు వెళుతున్న ఓ కారును తాండూరు నుంచి నగరానికి వెళ్తున్న మరో కారు మొయినాబాద్ మండల కేంద్రం సమీపంలో హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై ఢీకొట్టింది. చేవెళ్ల వైపు వెళుతున్న కారులో సుజాత, వెంకట్ లకు తీవ్ర గాయాలయ్యాయి. అదే కారులో ఉన్న కరీం అక్కడికక్కడే మృతి చెందగా నగరం వైపు వెళ్తున్న కారులో ఉన్న లోకేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాబురావు, అఖిల్, తీవ్ర గాయాలు కావడంతో నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందుకు సంబంధించి స్థానిక మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# హాకా రైతు సేవా కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే




**తలకొండపల్లి నవంబర్21 (ప్రజాజ్యోతి):**

హాకా(హైదరాబాదు అగ్రికల్చరల్ కో-ఆపరేటీవ్) రైతు సేవ కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్‌కు ఎమ్మెల్యే చొరవతో రాష్ట్ర ప్రభుత్వం హాకా(హైదరాబాదు అగ్రికల్చరల్ కో-ఆపరేటీవ్) రైతు సేవా కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగింది.ఈ హాకా రైతు సేవా కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుక్రవారం ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..హాకా రైతు సేవా కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.
ఈ హాకా రైతు సెంటర్ యజమానులకు పలు సూచనలతో రైతులను ఇబ్బంది పెట్టకుండా నాణ్యమైన ఎరువులు,ఇత్తనాలు,మందుల అందించే విధంగా చూడాలన్నారు.అలాగే రైతులు ఈ సేవ కేంద్రం ద్వారా రాయితీపై విత్తనాలు,ఎరువులు ప్రభుత్వ పథకాలన్నీ పొందవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ నిర్దేశించే మార్గదర్శక ప్రకారం రైతులకు విత్తనాలు సరఫరా అవుతాయని కొనియాడారు.అలాగే పంటల బీమా,సాంకేతిక సలహాలు కూడా లభిస్తాయి కాబట్టి రైతులందరూ హాకా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతన రసింహ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, డైరెక్టర్ అంజయ్య గుప్తా,కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి భగవాన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి,మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసి దాసరి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ గుప్తా,ఏ.వెంకటరెడ్డి,డేవిడ్,తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీశైలం,రమేష్, ప్రదీప్ రెడ్డి,ఎండి.ఆరిఫ్,టి కృష్ణ,జగదీశ్వర్ రెడ్డి,అబ్బాస్,పులిజాల విష్ణు, రవికుమార్ రెడ్డి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ యూనివర్సిటీ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

## ముందస్తుగా బీఆర్ఎస్వీ విద్యార్థుల అరెస్టు




**కూకట్ పల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జేఎన్టీయూ యూనివర్సిటీ స్థాపించి నేటికి 60 సంవత్సరాలు ( డైమండ్ జూబ్లీ) గడవడంతో డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నందుకు స్థానికంగా ఉన్న విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడంలో భాగంగా బీఆర్ఎస్వీ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ ను అరెస్ట్ చేసి జేఎన్టీయూ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్‌ను కలిసిన పిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వర కర్ణన్ తో చర్చించడం జరిగింది శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న హై-సిటీ ప్రాజెక్ట్ పనులు ఎస్ ఎన్ డి పి విభాగంలో జరుగుతున్న నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయా లని పిఏసి చైర్మన్ గాంధీ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి కర్ణన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.పెండింగ్ పనులు పూర్తి చేయాలని,రోడ్ల పునరుద్ధరణ కై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడలని,మట్టి రోడ్ల ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి




నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని,అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కానీలలో మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.కాలనీలలో విధి దీపాల నిర్వహణ సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, తక్షణమే విధి దీపాలు ఏర్పాటు కు నిధులు మంజూరు చేయాలని , అవసరమైన విధి దీపాలను ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.దీని పై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సానుకూలంగా స్పందించడం జరిగినది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలియచేసారు.అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలియచేసారు.

# ఆటోనగర్ డంపింగ్ యార్డు కెమికల్ దుర్వాసనపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆటోనగర్ డంపింగ్ యార్డు పరిసర కాలనీలలోని ప్రజలు దుర్భరమైన దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న విషయం గురించి మన్సూరాబాద్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు అధ్యక్షతన డంపింగ్ యార్డు నిర్మూలన కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మన ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. కొన్ని రోజుల క్రితం ఈ డంపింగ్ యార్డ్ పరిసరాల్లో ప్రత్యక్షంగా తిరిగి అన్ని వివరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే డంపింగ్ యార్డు నిర్మూలన కార్యాచరణ కమిటీ ద్వారా ప్రస్తుత వాస్తవాలు తెలుసుకుని జిహెచ్ఎంసి హైడ్రా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫారెస్ట్ టి ఎస్ ఎస్ ఐ సి ఐ ఎల్ ఎ తదితర శాఖల అధికారులతో రామ్ కి యాజమాన్యంతో అక్కడ ఉన్న పరిస్థితుల గురించి వివరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రసాయన కెమికల్ వాటర్ తోఆటోనగర్ ఇండస్ట్రియల్ పొల్యూటెడ్ డ్రైనేజ్ వాటర్ తో, ఫారెస్ట్ ఏరియాలోని కుంట నిండిపోయిన ప్రాంతములోని డర్టీ వాటర్ ను ప్రత్యేక%శీ%గా ట్యాంకర్స్ ను పెట్టి అత్యవసరంగా తరలించి ప్రజలు రోగాల భారీన పడకుండా చూడాలని హైడ్రా వారికి తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా వారికి సహకరించాలని ఆటవీ అధికారులకు సూచించారు. గతంలో ఎమ్మెల్యే మంజూరు చేయించిన ఎస్ టి పి ను త్వరితగతిన పూర్తి చేసి ఆటోనగర్ ఇండస్ట్రియల్ ప్రాంత డ్రైనేజ్ మొత్తం ఆ ఎస్ టి పి కి తరలించి, ప్రజలను రాబోయే రోగాల నుండి కాపాడాలని ఏఐఎల్ఎ కమిషనర్ కు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ



చేశారు.ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి మళ్లీ కెమికల్స్ తో కూడిన ఇండస్ట్రియల్ వేస్టేజ్ ఈ డంపింగ్ యార్డు వద్ద ఉన్న ఫారెస్ట్ కుంటలోనికి వస్తూ ప్రజలు తీవ్రమైన దుర్వాసనతో సత మతమవుతున్నారు అని, వెంటనే ఇన్స్పెక్షన్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు పిర్యాదు చేశారు.ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు ఇట్టి కార్యక్రమాలను పర్యవేక్షించడానికి వెంటనే ఆటోనగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతానికి వెళ్లి, పనులను పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి వాళ్లకు దిశానిర్దేశం చేయడం జరిగింది. వాళ్లకి ఏ అవసరం ఉన్నా, వాళ్ళ విధులకు ఎవరైనా ఇబ్బంది పెట్టినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలపడం జరిగింది. ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే ఈ సమస్యను పూర్తిగా నివారించి, ప్రజల కష్టాన్ని తొలగిస్తామని తెలియజేస్తున్నాం అని అన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రంకై ఎమ్మెల్యే వినతి

**తలకొండపల్లి నవంబర్21 (ప్రజాజ్యోతి):**

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఎర్పాటు చేయాలని అ గ్రామ నాయకులు శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో గ్రామస్థులు మాట్లాడుతూ...గట్టుఇప్పలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఎర్పాటు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు.రైతుల కోసం గట్టుఇప్పలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఎర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చంద్రశేఖర్ రెడ్డి,వెంకటయ్య యాదవ్,లింగం గౌడ్ తదితరులు ఉన్నారు.



# యువనేత మల్లికార్జున రెడ్డి మరణం బాధాకరం

**- చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్**

**- మల్లికార్జున్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన భీమ్ భరత్**

**చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి):**



శంకర్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గుంతాల మల్లికార్జున రెడ్డి హఠాత్ మరణం చాలా బాధాకరమని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మండలం బుల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నేత గుంతల మల్లికార్జున్ రెడ్డి శు క్రవారం శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్తుండగా గుండెపోటు రావడంతో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. మల్లికార్జున్ రెడ్డి మృతదేహానికి వారి స్వగ్రామంలో భీమ్ భరత్ కాంగ్రెస్ పార్టీ కండువాగప్పి పూలమల వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెబుతూ మల్లికార్జున్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి రాష్ట్ర నాయకులు ఉదయం మోహన్ రెడ్డి బద్దం కృష్ణారెడ్డి శ్రీనాథ్ గౌడ్ ప్రశాంత్ రెడ్డి ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**- ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలి**

**- ఐసిడిఎస్ ఆమనగల్ సిడిపీఓ శాంతి రేఖా**



**తలకొండపల్లి నవంబర్21 (ప్రజాజ్యోతి):**

బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ ఆమనగల్ సిడిపీఓ శాంతి రేఖా అన్నారు.తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు బాల్య వివాహల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ ఆమనగల్ సిడిపీఓ శాంతి రేఖా హాజరై విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..అమ్మాయిలు 18సంవత్సరాలు వచ్చాక మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు.చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లల్లో జన్యు పరమైన సమస్యలు ఎర్పడతాయన్నారు.బాల్యవివాహాలను ఎవ్వరూ కూడా ప్రోత్సాహించకుండా సంపూర్ణ అవగాహన కల్పించేందుకు అందరూ బాధ్యతాయుతమైన చర్యలు చేపట్టాలన్నారు.బాలికలకు యుక్త వయస్సు వచ్చిన వెంటనే వివాహాలు చేసి గ్రామీణ తల్లిదండ్రులు చేతులు దులుపుకుంటున్నట్లు తెలిపారు.అవగాహన సదస్సు అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల,అంగనవాడీ టీచర్స్ పద్మ,లక్ష్మీదేవి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.